

సంప్రదాయ వస్త్రధారణలో నిట్ విద్యార్థులు

# నిట్‌లో మాతృభాషా దినోత్సవం

**తాడేపల్లిగూడెం నిట్ క్యాంపస్, ఫిబ్రవరి 21:** మాతృ బాషను ప్రేమిస్తూ ఇతర బాషలను గౌరవించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఏపీ నిట్‌లో గురువారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృబాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు నిట్ డైరెక్టర్ సి.హెచ్.సూర్యప్రకాశరావు, అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తెలుగు వారి సాంప్రదాయ వస్త్రాలతో, కట్టుబొట్టు ధరించి నృత్యాలు కూచిపూడి, జానపద జావళిలను నర్తించిన తీరు ఆకట్టుకుంది. విద్యార్థులతో పాటు అధ్యాపకులు తెలుగు భాషాలోని అత్యంత క్లిష్టమైన సాహిత్య గీతాలను ఆలపించిన విధానం అలరించింది.

### ఆలోచింపజేసిన స్కిట్..

విద్యార్థులు తెలుగు భాషాలోని మార్పులపై చేసిన స్కిట్ అందరిని ఆలోచింపజేసింది. ప్రస్తుతం విద్యార్థులు తెలుగు బాషలో కేవలం పాసైతే సరిపోతుందనే ధోరణిలో ఉన్నారు. కొంత మంది అధ్యాపకుల ధోరణి అదే పంథాలో ఉందని విద్యార్థులు చేసిన స్కిట్ అందరినీ ఆలోచింపజేసింది.



అతిథులను సత్కరిస్తున్న సి. హెచ్.రావు



స్కిట్‌లో పాల్గొన్న విద్యార్థులు



కోలాటం ఆడుతున్న విద్యార్థినులు

# అమ్మభాషను ప్రేమించాలి.. ఏపీ నిట్‌లో ఘనంగా మాతృభాషా దినోత్సవం

# ఇతర భాషలను గౌరవించాలి

**పెదతాడేపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ, పట్టణం), న్యూస్‌టుడే:** మాతృభాషను ప్రేమించాలి.. ఇతర భాషలను గౌరవించాలని వక్తలు సూచించారు. తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని ఏపీ నిట్ తాత్కాలిక ప్రాంగణంలో గురువారం సాయంత్రం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి వివేకానంద లెప్రసీ మిషన్ ప్రెసిడెంట్ ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ 1952లో తూర్పు పాకిస్థాన్‌లో ఉన్న బెంగాలీలు తమ మాతృభాష కోసం ఉద్యమించగా పోలీసు కాల్పుల్లో ఐదుగురు ప్రాణాలను విడిచారని, వారి జ్ఞాపకార్థం ఈ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా అదే రోజున నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఏపీ నిట్ డైరెక్టర్ సీఎస్పీ రావు మాట్లాడుతూ భాష అనేది సంస్కృతిలో భాగమని, భాష మాధుర్యాన్ని ఎవరూ మరిచిపోకూడదని వివరించారు. ఎవరి మాతృభాషను వారు గౌరవించుకుంటూ, అమ్మభాష కీర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. దేశానికి అవసరమైన నూతన పరిశోధలపై దృష్టి పెట్టి దేశానికి, విద్యాసంస్థకు పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఆచార్యులతోపాటు యువతీ, యువకులు సంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని నిర్వహించారు.

✦ జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని నిట్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఉషా మానస చిత్రప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనను పరిశీలించిన వక్తలు ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో నిట్ రిజిస్ట్రార్ బి.అంబాప్రసారావు, ఆచార్యులు పి.నాగేశ్వరరావు, రాధాకృష్ణమాచార్యులు, జీఆర్‌కే శాస్త్రి, వీరేష్ కుమార్, శ్రీలత, కార్తికేయశర్మ, వ్యాయామ ఉపాధ్యాయిని సంధ్య పాల్గొన్నారు.



విద్యార్థినుల నృత్యం



సత్యనారాయణను సత్కరిస్తున్న నిట్ డైరెక్టర్



మాస్ కాపీయింగ్‌పై నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

## తెలుగు భాష గొప్పతనం..

నిట్‌లో తెలుగుదనం ఉట్టిపడింది. ఎప్పుడూ జీన్సులు, టీషర్టులు, పంజాబీలతో కనిపించే విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబయ్యారు. అందరినీ ఆకర్షించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా గురువారం నిట్ క్యాంపస్‌లో విద్యార్థులు ఆడారు, పాడారు. ఆనందంగా [illegible]. ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. పలు రాష్ట్రాల నుంచి హాజరైన విద్యార్థులు వేడుకలో భాగస్వాములు అయ్యారు. ఉదయం నుంచి తెలుగు పండుగ వేడుకగా సాగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ సూర్యప్రకాశ రావు, ఇతర ప్రొఫెసర్లు తెలుగు భాష గొప్పతనంపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. - **నిట్ క్యాంపస్**



తెలుగు పండుగకు సంప్రదాయ వస్త్రధారణలో హాజరైన విద్యార్థినులు



అబ్బాయే.. అమ్మాయి అయితే..



సంప్రదాయ వస్త్రధారణలో నిట్ డైరెక్టర్ సూర్యప్రకాశరావు, ఇతర అధ్యాపక సిబ్బంది



విద్యార్థిని ప్రదర్శన

# కమ్మనైన భాష తెలుగు

## ఎపి నిట్ డైరెక్టర్ సిఎస్‌పి రావు

**తాడేపల్లిగూడెం :** తేనెలొలుకు కమ్మనైన భాష తెలుగు అని జాతీయ సాంకేతిక విద్యాలయం (నిట్) డైరెక్టర్ సిఎస్‌పి.రావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని రూరల్ మండలం పెదతాడేపల్లిలోని ఎపి నిట్ తాత్కాలిక ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్‌పి.రావు మాట్లాడుతూ అమ్మ భాష తెలుగు భాష అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం తెలుగు భాష గొప్పదనంపై విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద లెప్రసీ సొసైటీ నిర్వాహకులు ఓలేటి సత్యనారాయణ, రిజిస్ట్రార్ అంబా ప్రసాద్, సీనియర్ అధ్యాపకులు రాధాకృష్ణమాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.